క్లుప్తంగా

సేంద్రీయ ఎరువుల వినియోగంపై అవగాహన

అడ్డాకుల: జానంపేట గ్రామంలో మంగళవారం రైతులకు సేంద్రీయ ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. చంబల్ ఫర్టిలైజర్ కంపెనీ ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రసాయనిక ఎరువుల వినియోగంతో అనేక రకాల నష్టాలు కలుగుతున్నాయని వివరించారు. వరి, వేరుశనగ పంటల్లో కలుపు నివారణ మందులు, తెగుళ్లు, చీడపీడల మందుల వినియోగం గురించి తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ రాజేంద్రప్రసాద్, నరేష్, శ్రీనివాస ట్రేడర్స్ యాజమాని శశిధర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

క్రీడల్లో ప్రోత్సహించాలి



హన్వాడ: క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని తహసీల్దార్ కిష్టునాయక్ పేర్కొన్నారు. పెద్దదర్పల్లి సమీపంలో గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల ఎస్జీఎఫ్‌లో జిల్లా స్థాయికి ఎంపికైన సందర్భంగా అభినందించారు. ప్రిన్సిపాల్ స్రవంతి, పీఈటీ సునీతల, ఎంపీడీఓ యశోద, ఎంఈఓ గోపాల్‌నాయక్ తదితరులు ఉన్నారు.

మండల కమిటీ ఎన్నిక

దేవరకద్ర: మండల వీరశైవ లింగాయత్ లింగ బలిజ మండల కమిటీని మంగళవారం వీరప్పయ్యస్వామి దేవాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు గాజుల శివకుమార్ ఆధ్వర్యంలో మండల కమిటీ గౌరవ అధ్యక్షుడిగా వీరభద్రయ్య, అధ్యక్షుడి గుత్తరాకేష్, ప్రధాన కార్యదర్శిగా శెట్టి శ్రీశైలం, కోశాధికారిగా ప్రవీణ్‌కుమార్‌లతో సభ్యులు ఎన్నికయ్యారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో బీసీ డీని సాధించుకున్నామని జిల్లా అధ్యక్షుడు శివకుమార్ అన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జీ కొండవీరన్న, జిల్లా గౌరవ అధ్యక్షుడు మూలసిద్ధలింగం పాల్గొన్నారు.

తైబజార్ (సంత) రద్దు



భూత్పూర్: పట్టణంలోని చౌరస్తాలో ప్రతి ఆదివారం నిర్వహించే తైబజార్‌ను రద్దు చేశారు. మంగళవారం భూత్పూర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసుదన్‌రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, విజయ్ గౌడ్, బోరింగ్ నర్సింహులు తదితరులు ఉన్నారు.

క్వాలిఫైడ్ అధ్యాపకులను నియమించాలి



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రభుత్వ బీఈడీ కాలేజీ, డీఈడీ కాలేజీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ విజయేందిరకు వినతి పత్రం సమర్పించారు. లెక్చరర్లుగా రిటైర్డ్ ఉద్యోగులను నియమించారని వారి స్థానంలో క్వాలిఫైడ్ అయిన అధ్యాపకులను నియమించాలని కోరారు. భానుప్రియ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

వివరాలు పక్కాగా సేకరించాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లాల కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. కలెక్టర్లతో మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ మంగళవారం నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్ విజయేందిర, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి పైలట్ ప్రాజెక్టు కింద ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్ పట్టణంలో, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలన్నారు. ఇందు కోసం నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని సూచించారు. 8వ తేదీ వరకు పూర్తి చేయాలని, 9న స్క్రూటినీ, 10న రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందన్నారు. అనంతరం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుపై ఆరా తీశారు. నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు.



స్విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో..



తిమ్మాయిపల్లి తండాలో..



గాధిర్యాల్‌లో..

పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మంగళవారం పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.

● రామచంద్రాపూర్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో హెచ్ఎం వడ్డెమాన్ బాలపీరు మాట్లాడుతూ బతుకమ్మ అంటే పూల పండుగ అని అన్నారు. టీఎస్ విజయ, కె.పద్మ, దేవకిదేవి, ఇందిర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

● తిమ్మాయిపల్లి తండాలో మంగళవారం పాఠశాల వద్ద బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. హెచ్ఎం బాలరాజు, ఉపాధ్యాయులు లక్ష్మణ్‌గౌడ్, మలేకబేగం, లక్ష్మీదేవి, విజయలక్ష్మి, నర్మద, గాయత్రి తదితరులు ఉన్నారు.

● దేవరకద్ర సమీపంలోని స్విట్స్‌లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. పెద్దరాజమూర్‌లో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో, మిడ్జిల్‌లో, మహమ్మదాబాద్, హన్వాడలో, చిన్నచింతకుంట, జడ్చర్ల పాఠశాలల్లో వేడుకలు జరిగాయి.



పెద్దరాజమూర్‌లో..



భూత్పూర్‌లో..



మిడ్జిల్ కేజీబీవీలో..



రామచంద్రాపూర్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థులు



బోయిన్‌పల్లి ఉన్నత పాఠశాలలో..



టంకరలో..



దుందుభీలో బతుకమ్మల నిమజ్జనం

జిల్లా కేంద్రంలో

కళాశాలలు, పాఠశాలలకు నేటి నుంచి సెలవులు కావడంతో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా మంగళవారం జరుపుకొన్నారు. బతుకమ్మలను అందంగా అలంకరించి పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.





మాడ్రన్ హైస్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, అధ్యాపకులు

ముగిసిన ఉపాధి హామీ ప్రజావేదిక

గండీడ్: ఉపాధిహామీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులపై రెండు రోజులుగా గండీడ్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న సామాజిక తనిఖీ మంగళవారం ముగిసింది. మొదటి రోజు 49 గ్రామాలకు సగం పూర్తి కాగా రెండోరోజు మిగతా గ్రామాలకు సంబంధించిన ప్రజావేదిక నిర్వహించారు. పలు సమస్యలు ప్రస్తావించారు. మస్టర్లపై సంతకాలు లేకపోవడం, రూల్ కాల్ లేకపోవడం, రికార్డుల నిర్వహణ అస్యవ్యస్తం పర్యవేక్షణ లోపం వంటివి బయట పడ్డాయి. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు పలువురికి రికవరీ రాశారు. వివరణ ఇవ్వాల్సిందిగా కోరారు. కొన్ని చోట్ల కూలీలు పని చేయకుండా డబ్బులు డ్రా చేశారని ఆరోపణ నేపథ్యంలో కూలీలను ప్రజా వేదికకు తీసుకువచ్చి చెప్పించాలని అధికారులు కోరారు. ఆరోపణలు ఏపీడీ, ఎంపీడీఓ విచారణ చేపట్టాల్సిందిగా అడిషనల్ డీఆర్డీఓ ముసాయిదా బేగం ఆదేశించారు. ఏపీడీ శ్రీపాదు, ఇంచార్జీ ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, సంతోష, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.



సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

'ఏచూరి మరణం తీరని లోటు



మాట్లాడుతున్న మధు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): బీమా ప్రైవేటీకరణను ఆపిన గొప్ప నాయకుడు ఏచూరి సీతారాం ఏచూరి అని.. పార్లమెంట్ మాజీ సభ్యుడు, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు మధు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏచూరి సంస్మరణ సభలో మాట్లాడారు. దేశంలో జమిలి ఎన్నికల నినాదం చెల్లుబాటు కాదన్నారు. ఏచూరి మరణం తీరని లోటన్నారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, సీపీఐ నాయకులు కందాల రామకృష్ణ, జిల్లా కార్యదర్శి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను బాధ్యతగా చూసుకోవాలి



జడ్చర్లలో..

చిన్నచింతకుంట: తల్లిదండ్రులను ప్రతిఒక్కరు బాధ్యతగా చూసుకోవాలని ఎస్ఐ ఆర్ శేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

సీనియర్ సిటిజన్లకు సత్కారం

జడ్చర్ల టౌన్: అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో కౌన్సిలర్ సతీష్ వృద్ధులను సత్కరించారు. ఎంపీడీఓ విజయ్‌కుమార్, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు నయీమోద్దీన్, సభ్యులు జమీలబేగం, సత్యనారాయణరెడ్డి, కాట్రపల్లి లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ రవిప్రకాష్, అయ్యన్నలు పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలో సీనియర్ సిటిజన్లకు సన్మానం

నవాబుపేటలో..

నవాబుపేట: మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్ల ఫోరంను కలెక్టర్ విజయేందిరా సన్మానించారు. ఫోరం అధ్యక్షుడు నర్సింహులును సత్కరించారు. సంఘం గౌరవ అధ్యక్షురాలు ఇందిరాదేవి, వెంకటేశ్వరప్ప, చిన్నస్వామి తదితరులను సైతం సన్మానించారు.

ముమ్మరంగా సర్వే

రాజాపూర్: గ్రామపంచాయతీ పరిధిలో చేసిన లేఅవుట్లపై గతంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ను తీసుకువచ్చింది. అయితే ప్రస్తుతం గ్రామపంచాయతీ అనుమతులతో చేసిన లేవుట్‌లను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ముమ్మరంగా సర్వే చేస్తున్నారు. మంగళవారం రాజాపూర్ మండలంలోని రాయపల్లి, ముదిరెడ్డిపల్లి, రంగారెడ్డిగూడ, కుచ్చర్‌కల్ గ్రామాల్లో సర్వేలు నిర్వహించారు.



సర్వేలో పాల్గొన్న కార్యదర్శులు

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు

మిడ్జిల్: ఇటీవల కోస్గి పట్టణంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో అండర్ 17 విభాగం హ్యాండ్‌బాల్ పోటీల్లో వస్పుల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి.. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం వెంకటయ్య తెలిపారు. విద్యార్థులను మంగళవారం పాఠశాల వద్ద అభినందించారు. పీఈటీ శంకర్‌నాయక్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ విభాగంలో తనిఖీ

పాలమూరు: ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్న డ్రగ్స్ స్టోర్, మెడిసిన్ సరఫరా విభాగాన్ని మంగళవారం పాలమూరు వైద్య కళాశాల ఫార్మాకాలజీ విభాగం హెచ్‌వోడీ బృందం ఆధ్వర్యంలో సందర్శించారు. మొదట ఆస్పత్రిలోని మొదటి అంతస్తులో ఉన్న స్టోర్ విభాగంలో ఉండే మెడిసిన్‌కు సంబంధించిన స్టాక్ ఎంట్రీ రిజిస్టర్స్, మెడిసిన్ కాలపరిమితి తేదీలను పరిశీలించారు. తేదీల ప్రకారం మొదట సరఫరా అయిన డ్రగ్స్‌ను మొదట రోగులకు అందించాలని సూచించారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

జడ్చర్ల: తాళం వేసి తీర్థయాత్రకు వెళ్లి ఇంట్లో చోరీ జరిగిన ఘటన స్థానిక రంగారావుతోటలో చోటు చేసుకుంది. సీఐ ఆదిరెడ్డి కథనం మేరకు.. రంగారావుతోటలో నివాసం ఉంటున్న విష్ణుచారీ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఇంటికి తాళం వేసి యాదగిరిగుట్టకు వెళ్లాడు. మంగళవారం తిరిగి ఇంటికి వచ్చేసరికి తాళం విరగొట్టి ఉండడంగ గమనించారు. లోనికి వెళ్లి చూడగా.. 40 తులాల వెండి వస్తువులు, ఎల్ఈడీ టీవీనీ దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు వారు కేసున మోదు చేశారు.

పిల్లల ఆరోగ్యం కోసమే గ్రోత్ మేళా



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పిల్లల ఆరోగ్యం కాపాడడం కోసం అంగన్వాడీ సెంటర్లో గ్రామ ఆరోగ్య పోషకాహార దినోత్సవం సందర్భంగా ప్రతినెలా 1 వ తేదీన గ్రోత్ మేళా నిర్వహిస్తున్నట్లు అంగన్వాడీ సూపర్వైజర్ జయప్రద తెలిపారు. మంగళవారం స్థానిక ఏనుగొండ లోని అంగన్వాడీ సెంటర్లో పిల్లల బరువు, ఎత్తులను ఆమె పరిశీలించారు. 5 సంవత్సరాల లోపు పిల్లల తక్కువ బరువు ప్రమాణాల గుర్తింపు కోసం సామ్ అండ్ మామ్ ప్రోగ్రాం నిర్వహించి, వారికి పోషకాహారం, బాలామృతం, గుడ్లు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. వార్డు ఆఫీసర్ కిష్టయ్య పాల్గొన్నారు.

ప్రదర్శన

నవాబుపేట: మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో క్రాఫ్ట్‌పై ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ జయరాంనాయక్, సూపర్ వైజర్ రాజరాజేశ్వరీ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలురకాల వస్తువులు తయారు చేసి ప్రదర్శించినట్లు వివరించారు. ఈఓపీఆర్డీ బద్రునాయక్, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్‌ను సిద్ధం చేయండి

దేవరకద్ర/చిన్నచింతకుంట: వీరప్పయ్యస్వామి షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సూచించారు. మంగళవారం దేవరకద్ర క్యాంపు కార్యాలయంలో వ్యాపారులు, అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. అంతకు ముందు వ్యాపారులు చాల కాలంగా ఎదురు చూస్తున్నాం పెట్టుబడులు పెట్టి షాపులను స్వంతంగా నిర్మించుకున్నాం వాటిని ప్రారంభోత్సవం చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే ఆదేశాలు జారీ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



దమగ్నాపురంలో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

అదేవిధంగా దమగ్నాపూరం చెరువులో మత్స్య కార్మికులతో కలిసి చేప పిల్లలను వదిలారు.

మురుగు సమస్య పరిష్కరిస్తాం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 21వ వార్డు పరిధిలోని శేషాద్రినగర్‌లో మురుగునీటి సమస్యను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆ కాలనీలో స్థానికులతో కలిసి పర్యటించారు. డ్రైయినేజీ వ్యవస్థ సరిగా లేక పోవడంతో ఎక్కడికక్కడ మురుగు గుంటలుగా మారాయని వారు వాపోయారు. స్పందించిన ఆయన వెంటనే పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి అక్కడి చిన్నారులతో పాటు గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఎదిర శివశంకర్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు.



శేషాద్రినగర్‌లో దెబ్బతిన్న డ్రైయినేజీని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్

విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు



తాము వేసిన చిత్రాలను చూపిస్తున్న విద్యార్థులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: 'స్వచ్ఛత హీ సేవలో భాగంగా మంగళవారం స్థానిక భగీరథకాలనీలోని మహబూబ్‌నగర్ గ్రామర్ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ నిషేధం, నీటి సంరక్షణ, సేంద్రియ ఎరువుల తయారీ తదితర అంశాలపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు.